ప్రభుత్వాస్పత్రిలో కోతుల బెడద

ఉరవకొండలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కోతుల బెడద అధికమైంది. దీంతో రోగులు, వారి బంధువులు బెంబేలెత్తుతున్నారు. కోతులు నేరుగా ఆస్పత్రిలోకి ప్రవేశించి, రోగుల వార్డుల్లోకి చొరబడుతున్నాయి. కోతులను బయటకు తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడి చేస్తున్నాయి. బాలింతల వార్డుల్లోకి వెళ్లి బయటకు వస్తుండటంతో బాలింతలు, చిన్నారులకు రక్షణ లేకుండా పోతోందని రోగుల బంధువులు వాపోతున్నారు. కోతులు ఆస్పత్రిలోని మంచినీటి ట్యాంకువద్ద ఉంటుండడంతో నీరు పట్టుకోవడానికి వెళ్లేందుకు రోగులు జంకుతున్నారు. వాచ్‌మెన్లు, సెక్యూరిటీగార్డులు, స్వీపర్లు విధుల్లో ఉన్నా పట్టించుకోవడంలేదని రోగుల బంధువులు అంటున్నారు.

– ఉరవకొండ:


తాగునీటి ట్యాంకు వద్ద కోతులు

క్లుప్తంగా

సమస్యల పరిష్కారమే లక్ష్యం


అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఓ వసంతబాబు

కళ్యాణదుర్గం: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యమని ఆర్డీఓ వసంతబాబు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఆర్డీఓ డివిజన్ పరిధిలోని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

విరివిగా రుణాలు ఇవ్వండి


మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ శ్రీదేవి

కూడేరు: బంగారంపై విరివిగా రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి సిబ్బందికి సూచించారు. సోమవారం ఆమె స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును తనిఖీ చేశారు. క్రాప్, డ్వాక్రా, హౌసింగ్, గోల్డ్, ఇతర రుణాలు, డిపాజిట్లపై మేనేజర్ రవి కుమార్, సిబ్బందితో ఆరా తీశారు. త్రివేణి, కుబేర స్కీమ్‌ల కింద డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కంటే వడ్డీ శాతం ఎక్కువ ఉంటుందన్న విషయాన్ని ప్రజలకు వివరించి, ఎక్కువ మంది డిపాజిట్లు చేసేలా చూడాలని సూచించారు. మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి


ఉపాధ్యాయుడు సత్యవరప్రసాద్ (ఫైల్)

ఉరవకొండ: స్థానిక డ్రైవర్స్‌కాలనీలో నివాసం ఉంటున్న సత్యవరప్రసాద్ (48) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విడపనకల్లు మండలం పాల్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సత్యవరప్రసాద్ గతంలో కోవిడ్ బారిన పడ్డాడు. ఊపిరితిత్తుల సమస్యతో అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని ఉరవకొండలోని స్వగృహానికి తీసుకెళ్లారు.

బాలికలకు స్వీయరక్షణ అవసరం


మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న

కళ్యాణదుర్గం: బాలికలకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని సీడీపీఓ లక్ష్మీప్రసన్న చెప్పారు. సోమవారం పట్టణంలోని స్థానిక కరణం చిక్కప్ప హైస్కూల్, బాలికోన్నత పాఠశాల, ఏపీ మోడల్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో బాలికల స్వీయ రక్షణపై కార్యక్రమాలు నిర్వహించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా సమన్వయకర్తలు కృష్ణమాచారి, ఆర్టీటీ కళా బృందం రాజు, మురళీకృష్ణ, కరాటే శిక్షకుడు భాస్కర్‌తో కలిసి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న ఏపీఎం రామకృష్ణ

బొమ్మనహాళ్: గ్రామాల్లో మహిళా రైతులు ఒక సంఘంగా ఏర్పడితే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెలుగు ఏపీఎం రామకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వీవోఏలు, వీఏఏలు, మహిళా సమైఖ్య సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ మండలంలోని ఇప్పటి వరకు 82 రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు. కౌలు రైతులు కూడా రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో చేరొచ్చన్నారు.

నీటి సమస్య తీర్చాలని నిరసన


ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మహిళలు

కుందుర్పి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కుందుర్పి కనసయ్యగుట్ట కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో సోమవారం నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఆరు నెలలుగా కాలనీకి మంచినీరు రాలేదన్నారు. కాలనీలో 120 కుటుంబాలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ తలారి రంగయ్య రెండు బోర్లు వేయించారని, అయితే అందులో నీరు లేదన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు తాగునీరు అందించాలని మహిళలు డిమాండ్ చేశారు.

కూటమి మోసాలను ఎండగడదాం


మెట్టు గోవిందరెడ్డిని సత్కరిస్తున్న నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్లు

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వ మోసాలు, వంచన పాలనను ప్రజలకు వివరించి, ఎండగడదామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల నియమింపబడిన మండల కన్వీనర్లు, నియోజకర్గ, జిల్లా అనుబంధ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి నేతలు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలతో పాటు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలను అమలు చేయలేమని చంద్రబాబు చేతులెత్తేయడం సిగ్గుచేటన్నారు. సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చి రూ. లక్షల కోట్లు అప్పులు చేసి, ఆ నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలను వంచించడమే కాక రెడ్‌బుక్ పాలన అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, వేధింపులకు పాల్పడడం సరికాదన్నారు. చంద్రబాబు మోసపూరిత రాజకీయాలు ప్రతి ఒక్కరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్ జగన్‌కు బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలోకొచ్చిన కేవలం 8 నెలల కాలంలోనే రూ.1.45 లక్షల కోట్ల అప్పు చేసి సూపర్ సిక్స్ హామీలను అమలు చేయని చంద్రబాబు తీరుపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు.

సమష్టిగా పనిచేసి పూర్వ వైభవంగా తెద్దాం:
మండల కన్వీనర్లు, జిల్లా అనుబంధ కమిటీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేద్దామని మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. రాయదుర్గంలో వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తీసుకురావడమే మన లక్ష్యం కావాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి కష్టమొచ్చినా వైఎస్ జగన్ అండగా ఉన్నారనే ధైర్యాన్ని మర్చిపోకూడదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రాయదుర్గం పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల జి.రామాంజనేయులు, గుమ్మఘట్ట కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, కణేకల్లు కన్వీనర్ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందారెడ్డి, బొమ్మనహాళ్ కన్వీనర్ ఆర్.రామాంజనేయులు, డి.హీరేహాళ్ కన్వీనర్ ఆర్.రవీంద్రరెడ్డి, తాలూకా, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు ఉషారాణి, చిత్రరవి, తొండె వెంకటేశులు, రామాంజనేయులు, నాగిరెడ్డి, కేశవరెడ్డి, నాగప్ప, పొరాళ్ల గోవిందరాజులు, రఘురాం, మురారి, విమల, ఎస్.రమేష్, ఆనందరెడ్డి, ధర్మానాయక్, శ్రీకాంత్, రవి, అరవా శివప్ప, కౌన్సిలర్లు లావణ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

సమష్టిగా పార్టీని మరింత బలోపేతం చేద్దాం


నూతన మండల కన్వీనర్లు, సమన్వయకర్త తలారి రంగయ్యను సన్మానించిన పార్టీ నేతలు


మైలార లింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

• సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: సమష్టిగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్లను సన్మానించారు. పట్టణ కన్వీనర్ సుధీర్, రూరల్ మండల కన్వీనర్ గోళ్ల సూర్యనారాయణ, కంబదూరు కన్వీనర్ వడ్డే వెంకటప్ప, కంబదూరు రూరల్ మండల కన్వీనర్‌గా కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, శెట్టూరు మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంతరాయుడు, కుందుర్పి మండల కన్వీనర్ కురబ హనుమంతరాయుడు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు.

ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కండి..
అనంతరం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడారు. నియోజకవర్గంలో కన్వీనర్లు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చినా స్పందిస్తూ సీనియర్ల సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. కూటమి నేతల అక్రమాలపై ఎప్పటికప్పుడు నిలదీయాలన్నారు. అంతకుముందు మండల కన్వీనర్లను రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, జెడ్పీటీసీలు బొమ్మన్న, రాధాస్వామి, ఎంపీపీలు మారుతమ్మ, కమల నాగరాజు, భీమేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి తిమ్మరాయుడు, యాక్టివిటీ కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాగలక్ష్మి, నరసింహులు, పాతలింగ, షేక్షావలి, చరణ్, తలారి రామాంజనేయులు, భీమప్ప, మురళి, కౌన్సిలర్ పరమేశ్వరప్ప, సోమ నాథ్ రెడ్డి, గంగాధర్, తిప్పేస్వామి, రామ్మూర్తి, ప్రతాప్, శీన, భట్టువానిపల్లి ఆంజనేయులు, మల్లికార్జున, కిరీటియాదవ్, నాగరాజు, గుప్తా, నాగేంద్ర, సర్పంచు లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలార లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ
బ్రహ్మసముద్రం : పిల్లలపల్లిలో మైలార లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరై పూజలు నిర్వహించారు. ఎంపీపీ కంబం చంద్రశేఖర్‌రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు రేవన్న, జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మండల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గోళ్లసూరి , సుధీర్, సర్పంచ్ తలారి గోవిందప్ప, నాయకులు సోమనాథరెడ్డి, భీమేష్, ఆంజనేయులు, లాయర్ రామాంజనేయులు, బిక్కిహరి, అంజి, రామాంజి, కిరీటియాదవ్ , పరంధామ రెడ్డి, మాజీ ఎంపీపీ మహదేవప్ప, ఎర్రిస్వామి, తాలూక రైతు సంఘం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి, అంగన్ వాడీ వింగ్ అధ్యక్షురాలు సునితమ్మ, అయ్యన్న, హనుమంతరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మంజునాథ, రాము, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనవ నారసింహ బ్రహ్మోత్సవాలు


ధ్వజారోహణ చేస్తున్న రామ్మూర్తి స్వామీజీ


పూజలందుకున్న లక్ష్మీ నవనారసింహస్వామి

రాయదుర్గంటౌన్: మండలం మల్లాపురంలో విప్రమలై లక్ష్మీ నవనారసింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ధోజారోహణ కార్యక్రమం జరిగింది. అనంతరం ధ్వజారోహణలో భాగంగా అంకుర్పారణం, కలశ స్థాపన, బేరితాడన మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. 11న శ్రీవారి కల్యాణోత్సవం, కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు, దీక్షా హోమం, దీక్షామాలధారణ, 12న రథాంగహోమం, మడుగుతేరు, బ్రహ్మరథోత్సవం జరుగుతుందని రామ్మూర్తి స్వామిజీ తెలిపారు.

ఖర్జూరపండ్లతో జంబుకేశ్వరుడి అలంకరణ



రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామికి సోమ వారం విశేష పూజలు జరిగాయి. ఖర్జూర పండ్లతో చేసిన ప్రత్యేక అలంకరణ ఆకట్టుకుంది.

మార్మోగిన శివ నామస్మరణ


జోడు లింగాలకు పూజలు నిర్వహించిన దృశ్యం

కూడేరు: మండల కేంద్రంలోని జోడులింగాల సంగమేశ్వరస్వామి ఆలయంలో శివనామస్మరణ మార్మోగింది. ఆలయ అర్చకులు జోడు లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జోడులింగాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

రైతులు అగ్రిస్టాక్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

గుమ్మఘట్ట: రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో స్టాక్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ నిర్మల్‌కుమార్ సోమవారం తెలిపారు. పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్‌కార్డుకు లింక్ అయిన సెల్‌ఫోన్ వెంట తీసుకెళ్లాలన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తెలిపారు.

నేటి నుంచి తిరుకల్యాణోత్సవం

బొకుగుప్ప: రంగాపురంలో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత రంగనాథస్వామి తిరుకల్యాణోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి సుప్రభాత సేవ, గణపతి పుణ్యానాంది, నవగ్రహరాధన, సాయంత్రం 3గంటలకు నవగ్రహ, గణపతి హోమాలు, పూర్ణాహుతి, అన్న సంతర్పణ నిర్వహించనున్నారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి కల్యాణోత్సవం, అనంతరం తిరుకల్యాణోత్సవ విగ్రహాలతోపాటు ప్రభను ఊరేగించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

రాబోవు విద్యాసంవత్సరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు


ఎస్సీ హాస్టల్ భవనాలను పరిశీలిస్తున్న కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రిన్సిపాళ్లు

కణేకల్లు: కణేకల్లులో వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కాలేజీ ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కళ్యాణదుర్గం, రాయదుర్గం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాళ్లు జయరామిరెడ్డి, రఘురామమూర్తి తెలిపారు.సోమవారం ఆర్జేడీ ఆదేశాల మేరకు ప్రిన్సిపాళ్లు కణేకల్లు ఇంటర్ కాలేజీని సందర్శించారు. ఇంటర్ సెకెండియర్‌లో విద్యార్థులు ఎంత మంది చదువుతున్నారనే విషయాన్ని స్థానిక ప్రిన్సిపాల్ ఆంజినేయలును అడిగి తెలుసుకున్నారు. ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం డిగ్రీ కాలేజీల్లో ఫస్ట్ ఇయర్ ఎంత మంది చదువుతున్నారే వివరాలను కూడా సేకరించారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల విద్యార్థుల సౌకర్యార్థం కణేకల్లులో డిగ్రీ కాలేజీని ప్రారంభించాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచు ఆనంద్, కణేకల్లు చెరువు సంఘం అధ్యక్షుడు బీటీ రమేష్, మాజీ అధ్యక్షులు వేలూరు మరియప్ప, చంద్రశేఖర్‌గుప్తా పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర ఆలయ ప్రారంభోత్సవం


రామలింగేశ్వరస్వామి ఆలయంలో హోమంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి – కొత్తూరు గ్రామాల మధ్యలో నిర్మించి రామలింగేశ్వర స్వామి నూతన ఆలయాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో రామలింగేశ్వరస్వామి విగ్రహాన్ని గర్భగుండిలో ప్రతిష్టించారు. ఆలయ ఆవరణలో వేద పండితులు హోమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామంజనేయులు, ఎంపీటీసీ కొత్తూరు తిమ్మప్ప, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పరమేశ్వర, నాయకులు అంజిరెడ్డి, మురళి, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ గుళికలతో నులిపురుగుల నివారణ


కంబదూరులో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నివారించొచ్చని వైద్యాధికారులు తెలియజేశారు. సోమవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి 19 ఏళ్లలోపు విద్యార్థులకు వైద్య సిబ్బంది, అధికారులు అవగాహన కల్పించారు. నులిపురుగలను నివారిస్తే పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు.


బొమ్మనహాళ్‌లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న డాక్టర్ గీతాభార్గవి

కంబదూరు: మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలోని 1-19 ఏళ్లలోపు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. మొదటి రోజు 10,548 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వైద్యాధికారి ఆసియా తెలిపారు.

బ్రహ్మసముద్రం : మండల వ్యాప్తంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో దాదాపు 12,432 మంది పిల్లలకు వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నందకిశోర్, ఎస్ఓ మహాలక్ష్మీ, పీహెచ్ఎన్ మేరీ , రామలక్ష్మి ఏఎన్ఎం నాగమణి పాల్గొన్నారు.

కూడేరు: మండల వ్యాప్తంగా నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. డాక్టర్ సౌమ్యారెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గొటుకూరు వద్దనున్న ద వెరిడైన్ ఎకో పాఠశాలలో నులి పురుగుల వ్యాప్తి–నివారణపై పిల్లలకు అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్లు మురళి, భాను, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల వ్యాప్తంగా మొత్తం 9,052 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ఎంఈఓ శ్రీధర్, డాక్టర్ తరుణసాయి తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, సీహెచ్ఓ శోభరాణి, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఏఎన్ఎం భారతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ: మండల వ్యాప్తంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం అందించారు. రాకెట్ల, కొకుంట్ల పీహెచ్‌సీ, ఉరవకొండ సీహెచ్‌సీ పరిధిలో మాత్రలు పంపిణీ చేశారు. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేష్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ప్రిన్సిపాల్ అష్రాఫ్ అలీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో 11,984 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు బాలాజీనాయక్, సందేశ్‌కుమార్, సీహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్ ఆది బయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొకుగుప్ప: మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో 6,345 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ విజయ్‌కుమార్, సరోజ, వసంత, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మి, మల్లేశ్వరి, గీతాభార్గవి, కుమార రాజు ఆధ్వర్యంలో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆల్బెండజోల్‌మాత్రలు అందించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ ఉమాదేవి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పట్టాభిరాముడి గరుడోత్సవం


గరుడోత్సవ దృశ్యం


అలంకరణలో పట్టాభిరాములు

కళ్యాణదుర్గం: స్థానిక కోటవీధిలో వెలసిన పట్టాభి రామ స్వామి ఆలయంలో పట్టాభి రాముడి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామిని గరుడ వాహనంలో ఊరేగించారు. ఉదయం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో పూజలు ప్రారంభించారు. 14 వరకు బ్రహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.


ఎడిసన్ స్కూల్ సీజ్ చేయాలని ఆందోళన


ఎడిసన్ స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న ఎస్ఐ, విద్యార్థుల తల్లిదండ్రులు

ఉరవకొండ: స్థానిక గవిమఠం ప్రాంగణంలో ది ఎడిసన్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌ను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం నిరసన తెలియజేశారు. హెచ్ఎం నజీరియా బేగంతో విద్యార్థుల తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అపార్ కోసం స్కూల్ రికార్డుల్లో పేర్లు సరిచేయాలని నెలల తరబడి తిరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. ఎస్ఐ జనార్దన్‌నాయుడు సిబ్బందితో కలిసి పాఠశాల హెచ్ఎంతో మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

పేదలకు ఇళ్లు మంజూరు చేయండి


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని ఇళ్లులేని పేదలకు నూతన గృహాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున డిమాండ్ చేశారు. 130 అర్జీలను కలుగోడు సచివాలయంలో వీఆర్వో రుద్రమునికి అందించారు. మండల కార్యదర్శి తిప్పేస్వామి, ఏపీ రైతు సంఘం తాలుకా అధ్యక్షులు నరసింహు లు, ఏఐవైఎఫ్ తాలుకా ఉపాధ్యక్షులు తేజ, నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

గోనబావి రోడ్డు నిర్మించాలని ధర్నా
గుమ్మఘట్ట: గుమ్మఘట్ట – గోనబావి రోడ్డు నిర్మించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద గోనబావి గ్రామస్తులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరైన అధికారులు
కూడేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అధికారులు హాజరయ్యారు. గత మంగళవారం 'ప్రజా సమస్యలు పరిష్కరించే వారు లేరా?' శీర్షికన 'సాక్షి'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. తహసీల్దార్ మహబూబ్ బాషా స్వీకరించారు. ఎంఈఓ మహమ్మద్ గౌస్, సీఎస్‌డీటీ లక్ష్మీదేవి, ఏపీఓ తులసి ప్రసాద్, ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రారంభమైన పది ప్రీ ఫైనల్ పరీక్షలు
రాయదుర్గంటౌన్: పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం తెలుగు పరీక్షను విద్యార్థులు రాశారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 20 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ నాగమణి తెలిపారు.

పాఠశాలలో జన్మదిన వేడుకలపై ఫిర్యాదు

కుందుర్పి: ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్మెల్యే మేనల్లుడు ధర్మతేజ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ ఎంపీపీ భర్త నాగరాజు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కే. హనుమంతరాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంఈఓ తిప్పేస్వామికి సోమవారం ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ధర్మతేజ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లయితే తాము హర్షిస్తామన్నారు. కానీ పాఠశాలల్లోనే కేక్ కట్ చేయడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ నాయకులు పాల్గొనడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు ముజీవుల్లా, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, వార్డు సభ్యులు మంజునాథ్, బూత్ కన్వీనర్ నరేష్, అంజయ్య, లక్ష్మణమూర్తి, నాగేంద్రరెడ్డి, నగేష్, సజ్జల శ్రీనివాసులు, రేవన్న, రాజు, సచివాలయ కన్వీనర్ అంజి తదితరులు పాల్గొన్నారు.